RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 161 | శనివారం 24 అక్టోబర్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



2 లో..

## యువశక్తితో బలమైన భారత్..

### చిన్మయ సమ్మేళనంలో మోదీ ప్రసంగం

యువశక్తిని సద్వినియోగం చేసుకోవడం ద్వారానే బలమైన భారత్‌ను నిర్మించవచ్చని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. శుక్రవారం ఢిల్లీలోని భారత్ మండపంలో 'చిన్మయ అమృత మహోత్సవ గ్లోబల్ సమ్మేళన్'ను ప్రధాని మోదీ ప్రారంభించారు. చిన్మయ మిషన్ 75 ఏళ్ల ఉత్సవాల ముగింపు కార్యక్రమం నేటి నుంచి అక్టోబర్ 25 వరకు జరగనుంది.ఈ కార్యక్రమంలో ప్రసంగించిన మోదీ... 1993లో ఆధ్యాత్మిక గురువు స్వామి చిన్మయానందతో జరిగిన తన చివరి సమావేశాన్ని గుర్తు చేసుకున్నారు.

## పోలీస్ శాఖలో అనేక సంస్కరణలు తెచ్చాం

రాష్ట్రాన్ని నక్సల్స్ ఫ్రీ తెలంగాణగా మార్చాం

రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు కేంద్ర ప్రభుత్వం అవార్డులు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి






2 లో..

పోలీస్ శాఖలో అనేక సంస్కరణలు తీసుకువచ్చామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. దక్షిణాది రాష్ట్రాల పోలీస్ సమన్వయ కమిటీ భేటీ ఈరోజు (శుక్రవారం) హైదరాబాద్‌లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి, తెలంగాణ, ఏపీ, కర్ణాటక, తమిళనాడు, కేరళం డీజీపీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు.తమ హయాంలో హైడ్రా, ఈగల్, ఈజీ సేఫ్ ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి వెల్లడించారు. నార్కోటిక్స్ నియంత్రణకు అనేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. రాష్ట్రాన్ని నక్సల్స్ ఫ్రీ తెలంగాణగా మార్చామని ఉద్ఘాటించారు. రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు కేంద్ర ప్రభుత్వం అవార్డులు ఇచ్చిందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.



### ఢిల్లీలో పాఠశాలలకు బాంబు బెదిరింపులు.. రంగంలోకి పోలీసులు, డాగ్ స్క్వాడ్ బృందాలు

2

దేశ రాజధాని ఢిల్లీలో శుక్రవారం ఉదయం రెండు పాఠశాలలకు బాంబు బెదిరింపులు రావడం కలకలం రేపింది. రోహిణిలోని వెంకటేశ్వర్ పబ్లిక్ స్కూల్, మయూర్ విహార్‌లోని సాల్వాన్ పబ్లిక్ స్కూల్‌కు బెదిరింపులు వచ్చాయి. ఉదయం సుమారు 9:37 గంటలకు రోహిణిలోని వెంకటేశ్వర్ పబ్లిక్ స్కూల్‌కు తొలుత బాంబు బెదిరింపు వచ్చింది.



2

### మెటా కళ్లద్దాలతో నాపై స్టింగ్ ఆపరేషన్‌కు యత్నం: కర్ణాటక సీఎం

### క్యూర్ పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణమే లక్ష్యం: మంత్రి పొంగులేటి



2

క్యూర్ పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణమే లక్ష్యమని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మూడు విడతల్లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలను పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈరోజు (శుక్రవారం) ఇందిరమ్మ టవర్స్‌పై హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్--మల్కాజిగిరి కలెక్టర్లతో మంత్రి పొంగులేటి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై మంత్రి పొంగులేటి అధికారులకు దిశానిర్దేశం చేశారు.

2



### తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం.. ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు..!

### దేశంలో కేసీఆర్ కీలకం కాబోయే రోజులు దగ్గరలో ఉన్నాయి: కేటీఆర్

గత ఎన్నికల్లో హైదరాబాద్‌లో కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలవలేదని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఈరోజు (శుక్రవారం) తెలంగాణ భవన్‌లో అంబర్‌పేట నేతల సమావేశంలో కాంగ్రెస్, బీజేపీపై మాజీ మంత్రి తీవ్ర విమర్శలు చేశారు. అడ్డమైన మాటలు, ప్రచారం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ఎప్పుడు ఎన్నిక వస్తుందా.. కేసీఆర్‌కు ఎప్పుడు ఓటు వేయాలా అని ప్రజలు ఎదురు చూస్తున్నారని తెలిపారు.

2



### ఎల్‌నినో ప్రభావంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి: సీఎస్ సంజయ్ జాజు

: తెలంగాణలో ఎల్‌నినో ప్రభావంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గ్రామాలు, పట్టణాల్లో ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలు చేపట్టింది. సమాచార, పౌరసంబంధాల శాఖ, తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఈరోజు (శుక్రవారం) రవీంద్రభారతిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో సీఎస్ సంజయ్ జాజు పాల్గొన్నారు.

2



### ఖలిస్థాన్ పేరుతో బెదిరింపులు.. అమితాబ్ బచ్చన్, దిల్జిత్‌లే టార్గెట్.. ముంబైలో తీవ్ర కలకలం

2





# యువశక్తితో బలమైన భారత్..

## చిన్మయ సమ్మేళనంలో మోదీ ప్రసంగం



ఇంటర్నెట్ డెస్క్:

యువశక్తిని సద్వినియోగం చేసుకోవడం ద్వారానే బలమైన భారత్‌ను నిర్మించవచ్చని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. శుక్రవారం ఢిల్లీలోని భారత్ మండపంలో 'చిన్మయ అమృత మహోత్సవ గ్లోబల్ సమ్మేళన్'ను ప్రధాని మోదీ ప్రారంభించారు. చిన్మయ మిషన్ 75 ఏళ్ల ఉత్సవాల ముగింపు కార్యక్రమం నేటి నుంచి అక్టోబర్ 25 వరకు జరగనుంది. ఈ కార్యక్రమంలో ప్రసంగించిన మోదీ... 1993లో ఆధ్యాత్మిక గురువు స్వామి చిన్మయానందతో జరిగిన తన చివరి సమావేశాన్ని గుర్తు చేసుకున్నారు. ఆ భేటీలో దేశాభివృద్ధిలో యువత పాత్ర, యువశక్తిని పెంపొందించడంపైనే ప్రధానంగా చర్చ జరిగినట్లు మోదీ వెల్లడించారు. స్వామిజీతో సమావేశం జరిగిన కొన్నేళ్లకే ప్రజలు తనకు గుజరాత్ ముఖ్యమంత్రిగా సేవ చేసే అవకాశం కల్పించారని, అప్పటి నుంచి తన విధానాలన్నింటిలోనూ యువతే కేంద్ర బిందువుగా నిలుస్తోందని మోదీ పేర్కొన్నారు. అలాగే, చికాగోలో జరిగిన 'పార్లమెంట్ ఆఫ్ ది వరల్డ్ రిలీజియన్స్' శతాబ్ది ఉత్సవాలకు హాజరుకావాలంటూ తాను చేసిన ఆహ్వానాన్ని స్వామి చిన్మయానంద అప్పట్లో అంగీకరించిన విషయాన్ని ప్రధాని గుర్తు చేసుకున్నారు. చిన్మయ మిషన్ కేవలం ఒక సాధారణ సంస్థ కాదని, ఒక సనాతన ఆధ్యాత్మిక తత్వానికి రూపమని మోదీ అభివర్ణించారు. తన నాగరికతా మూలాల నుంచే భారతదేశం గుర్తింపు పొందుతోందని, మన దేశమే మన స్మృతికి జన్మస్థానమని మోదీ స్పష్టం చేశారు. చిన్మయ అమృత మహోత్సవ వేడుకల్లో భాగంగా దేశవ్యాప్తంగా సుమారు 300 రోజుల్లో 40,000 కిలోమీటర్లు ప్రయాణించి, లక్షలాది మందిని కలుసుకున్న యువతీయువకుల బృందాన్ని ప్రధాని ప్రశంసించారు. వేదాంత, భగవద్గీత జ్ఞానాన్ని అందరికీ అందించే లక్ష్యంతో 1951లో స్వామి చిన్మయానంద ఈ మిషన్‌ను ప్రారంభించారు.

# ఢిల్లీలో పాఠశాలలకు బాంబు బెదిరింపులు.. రంగంలోకి పోలీసులు, డాగ్ స్క్వాడ్ బృందాలు

న్యూఢిల్లీ:

దేశ రాజధాని ఢిల్లీలో శుక్రవారం ఉదయం రెండు పాఠశాలలకు బాంబు బెదిరింపులు రావడం కలకలం రేపింది. రోహిణిలోని వెంకటేశ్వర్ పబ్లిక్ స్కూల్, మయూర్ విహార్‌లోని సాల్వాన్ పబ్లిక్ స్కూల్‌కు బెదిరింపులు వచ్చాయి. ఉదయం సుమారు 9:37 గంటలకు రోహిణిలోని వెంకటేశ్వర్ పబ్లిక్ స్కూల్‌కు తొలుత బాంబు బెదిరింపు వచ్చింది. అనంతరం ఉదయం 9:57 గంటలకు మయూర్ విహార్‌లోని సాల్వాన్ పబ్లిక్ స్కూల్‌కు కూడా ఇలాంటి బెదిరింపే అందింది. పాఠశాల ప్రాంగణాల్లో బాంబులు ఉన్నాయనే సమాచారంతో ఆయా పాఠశాలల యాజమాన్యాలు పోలీసులకు సమాచారం అందించాయి.సమాచారం అందుకున్న ఢిల్లీ పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తమయ్యారు. వెంటనే వెంకటేశ్వర్ పబ్లిక్ స్కూల్, సాల్వాన్ పబ్లిక్ స్కూల్ వద్దకు చేరుకున్నారు. ముందు జాగ్రత్త చర్యగా విద్యార్థులు, సిబ్బందిని పాఠశాలల నుంచి తరలించారు. అనంతరం పోలీసులు, ఫైర్ సిబ్బంది, డాగ్ స్క్వాడ్ బృందాలు ముమ్మర తనిఖీలు చేపట్టాయి. మరోవైపు, బాంబు బెదిరింపులు ఎక్కడి నుంచి వచ్చాయి? వాటి వెనుక ఎవరున్నారు? అనే కోణాల్లో పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. బెదిరింపుల్లో నిజానిజాలను నిర్ధారించేందుకు భద్రతా తనిఖీలు కొనసాగుతున్నాయి.ఈ ఘటన విద్యార్థుల తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన కలిగించింది. విషయం తెలుసుకున్న వెంటనే చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లల కోసం పాఠశాలల వద్దకు చేరుకున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తనిఖీల అనంతరం పోలీసులు వెల్లడించనున్నారు. కాగా, ఇటీవల పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, కోర్టులు, విమానాశ్రయాలు సహా ఇతర ప్రముఖ ప్రాంతాల్లో బాంబులు పెట్టామని పేర్కొంటూ ఈ-మెయిల్స్, ఫోన్ కాల్స్ రావడం సర్వసాధారణమైంది.

# మెటా కళ్లద్దాలతో నాపై స్టింగ్ ఆపరేషన్‌కు యత్నం: కర్ణాటక సీఎం

ఇంటర్నెట్ డెస్క్:

కర్ణాటక సీఎం డీకే శివకుమార్ తాజాగా సంచలన ఆరోపణలు చేశారు. తనపై స్టింగ్ ఆపరేషన్‌కు ప్రయత్నం జరిగిందని చెప్పారు. తనతో పాటు కేరళ సీఎం వీడీ సతీశన్‌ను కూడా టార్గెట్ చేశారని ఆరోపించారు. స్థానిక మీడియాకు తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో సీఎం ఈ ఆరోపణలు గుప్పించారు.మెటా స్మార్ట్ కళ్లద్దాలు ధరించిన ఓ వ్యాపారవేత్త తనను కలిసేందుకు రావడంతో అనుమానం కలిగిందని కర్ణాటక సీఎం చెప్పారు. దీంతో, ఆ వ్యాపారవేత్త ఇంకా ఏయే రాజకీయ నాయకుల్ని కలిశారో తెలుసుకునేందుకు ప్రయత్నించానని అన్నారు. కాంగ్రెస్ నేతలే టార్గెట్‌గా భారీ స్టింగ్ ఆపరేషన్‌కు ప్రణాళికలు రెడీ అయ్యాయని ఆరోపించారు. అందులో భాగంగానే తనను టార్గెట్ చేశారని చెప్పారు.అధికారుల ద్వారా అపాయింట్‌మెంట్ తీసుకుని ఓ పారిశ్రామికవేత్త తనను కలిసేందుకు వచ్చారని సీఎం డీకే శివకుమార్ చెప్పారు. తొలుత వ్యాపార వ్యవహారాలు మాట్లాడాక విషయం రాజకీయాలవైపు మళ్లిందని అన్నారు. రాజకీయ పరిణామాలు, బూత్ స్థాయి వ్యూహాల గురించి ఆ పారిశ్రామికవేత్త మాట్లాడటం ప్రారంభించారని చెప్పారు. చర్చ సడెన్‌గా రాజకీయాల వైపు మళ్లడంతో పాటు ఆ వ్యక్తి పెట్టుకున్న కళ్లద్దాలను చూశాక తనకు అనుమానం కలిగిందని అన్నారు.వ్యాపారవేత్త బ్యాక్‌గ్రౌండ్ ఏంటో కనుక్కోవాలని అధికారులను ఆదేశించినట్టు చెప్పారు. ఆ వ్యాపారవేత్త స్మార్ట్ గ్లాసెస్ పెట్టుకున్నట్టు తనకు ఆ తరువాత సమాచారం వచ్చిందని తెలిపారు. కేరళ సీఎం వీడీ సతీశన్‌తో సమావేశం సందర్భంగా కూడా ఆ వ్యక్తి మెటా గ్లాసెస్ ధరించినట్టు తెలిసిందని అన్నారు. ఇతర రాష్ట్రాల సీఎంలతో సమావేశం సందర్భంగా మాత్రం ఆయన ఇలాంటి కళ్లద్దాలు పెట్టుకోనట్టు తన దృష్టికి వచ్చిందని చెప్పారు. ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని కేబినెట్ సహచరులకు సూచించానని అన్నారు.స్టింగ్ ఆపరేషన్‌కు ప్రయత్నించిన వారిపై చర్యలు ఎందుకు తీసుకోలేదన్న ప్రశ్నకు ఆయన బదులిస్తూ ఈ వ్యవహారంలో పోలీసులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. విషయాలను గోప్యం ఉంచుతున్నారని వెల్లడించారు. 'చర్యలు తీసుకోవట్లేదని మీకు ఎవరు చెప్పారు? మీకు తెలీదు అంతే.. మేము ఈ విషయాలను బయటకు చెప్పట్లేదు' అని సీఎం డీకే శివకుమార్ అన్నారు.ప్రస్తుతం కర్ణాటకలో మాజీ ముఖ్యమంత్రి సిద్దరామయ్యకు సంబంధించి స్టింగ్ ఆపరేషన్ తాలుకూ వీడియోలు కలకలం రేపుతున్నాయి. ఈ అంశంపై కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీలు పరస్పర ఆరోపణలు చేసుకుంటున్నాయి. తనపై ఇంతటి కుట్ర జరుగుతుంటే మాజీ సీఎం సిద్దరామయ్య ఎందుకు మౌనంగా ఉంటున్నారని కేంద్ర మంత్రి కుమార స్వామి ప్రశ్నించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో స్టింగ్ ఆపరేషన్ వెనుక ఎవరున్నారో, ఏ లక్ష్యంతో ఈ ఆపరేషన్‌కు తెరతీశారో అనే అంశాలు తీవ్ర ఉత్కంఠను రేపుతున్నాయి.

# పోలీస్ శాఖలో అనేక సంస్కరణలు తెచ్చాం




## రాష్ట్రాన్ని నక్సల్స్ ఫ్రీ తెలంగాణగా మార్చాం

## రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు కేంద్ర ప్రభుత్వం అవార్డులు

## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్,

పోలీస్ శాఖలో అనేక సంస్కరణలు తీసుకువచ్చామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. దక్షిణాది రాష్ట్రాల పోలీస్ సమన్వయ కమిటీ భేటీ ఈరోజు (శుక్రవారం) హైదరాబాద్‌లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి, తెలంగాణ, ఏపీ, కర్ణాటక, తమిళనాడు, కేరళం డీజీపీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు.తమ హయాంలో హైడ్రా, ఈగల్, ఈజీ సేఫ్ ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి వెల్లడించారు. నార్కోటిక్స్ నియంత్రణకు అనేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. రాష్ట్రాన్ని నక్సల్స్ ఫ్రీ తెలంగాణగా మార్చామని ఉద్ఘాటించారు. రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు కేంద్ర ప్రభుత్వం అవార్డులు ఇచ్చిందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

# క్యూర్ పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణమే లక్ష్యం: మంత్రి పొంగులేటి

హైదరాబాద్,

క్యూర్ పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణమే లక్ష్యమని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మూడు విడతల్లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలను పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈరోజు (శుక్రవారం) ఇందిరమ్మ టవర్స్‌పై హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్--మల్కాజిగిరి కలెక్టర్లతో మంత్రి పొంగులేటి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై మంత్రి పొంగులేటి అధికారులకు దిశానిర్దేశం చేశారు. పేదల ఉపాధికి ఆటంకం లేకుండా నివాస ప్రాంతాలకు సమీపంలోనే ఇళ్లు నిర్మిస్తున్నామని వెల్లడించారు. ఈ టవర్స్ నిర్మాణానికి భూముల గుర్తింపును వేగవంతం చేయాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.

### ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలి..

మొదటి విడతలో ఒక్కో నియోజకవర్గానికి సుమారు 500ల ఇళ్లను నిర్మిస్తున్నట్లు మంత్రి పొంగులేటి చెప్పారు. రెండో, మూడో విడతల నిర్మాణాలకు ముందుగానే స్థలాలను గుర్తిస్తున్నామని అన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆధునిక సాఫ్ట్‌వేర్‌తో ఆన్‌లైన్ డ్రా ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. డ్రా ప్రక్రియ ప్రత్యక్ష ప్రసారానికి ఏర్పాట్లు చేశామని అన్నారు. యూట్యూబ్‌లో ఎప్పుడైనా లబ్ధిదారుల ఎంపిక వివరాలు చూసుకునే అవకాశం కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలని అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సూచించారు.

# తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం.. ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు..!

హైదరాబాద్,

తెలంగాణ ప్రభుత్వం ఇక నుంచి ఇంటి వద్దకే మీ సేవా, ఆధార్ సేవలు తీసుకువచ్చేందుకు సిద్ధమవుతోంది. అలాగే, ఆదాయ, కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు ఇంటి వద్దే పొందే అవకాశం కల్పించనుంది. ఆధార్ నమోదు, వివరాల అప్‌డేట్ సేవలు కూడా ఇంటి వద్దకే తీసుకురానుంది. మీ సేవా డోర్‌స్టెప్ ద్వారా డెలివరీకి తొలి నెలలోనే మంచి స్పందన వచ్చింది. 1100 టోల్‌ఫ్రీ నంబర్‌కు 3,885 కాల్స్, 1100కు కాల్ చేసి లేదా మీ సేవా పోర్టల్ ద్వారా సేవలు బుక్ చేసుకోవచ్చని అధికారులు తెలుపుతున్నారు. క్యూల్లో నిలబడే అవసరం లేకుండా ఇంటి వద్దే సేవలు తీసుకురానుంది. ప్రస్తుతం జఖ=జు పరిధిలోని ప్రాంతాల్లోనే డోర్‌స్టెప్ సేవలు ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. బుక్ చేసుకున్న సేవల ఆధారంగా నిర్దేశిత రుసుములు చెల్లించాలనే షరతును విధించింది. తెలంగాణ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో ఈ సేవలను రాష్ట్ర ప్రభుత్వం బలోపేతం చేస్తోంది.

# ఎల్‌నినో ప్రభావంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి: సీఎస్ సంజయ్ జాజు

హైదరాబాద్,

: తెలంగాణలో ఎల్‌నినో ప్రభావంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గ్రామాలు, పట్టణాల్లో ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలు చేపట్టింది. సమాచార, పౌరసంబంధాల శాఖ, తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఈరోజు (శుక్రవారం) రవీంద్రభారతిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో సీఎస్ సంజయ్ జాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.రాష్ట్రంలో 20 శాతానికి పైగా వర్షపాతం తగ్గిందని సీఎస్ తెలిపారు. వర్షపాతం తగ్గడంతో సుమారు 20 శాతం పంట విస్తీర్ణం తగ్గిందని చెప్పుకొచ్చారు. రాష్ట్ర రిజర్వాయర్లలో 30-40 శాతం మాత్రమే నీటి నిల్వలు తగ్గాయన్నారు. నీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలని సూచించారు. ఎండల సమయంలో తగినంత నీరు తాగాలని, మధ్యాహ్నం బయటకు వెళ్లడం తగ్గించాలన్నారు. వృద్ధులు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వెల్లడించారు. నీటి కొరత నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఎల్‌నినో ప్రభావంపై ప్రజలకు నిరంతరం సూచనలు, హెచ్చరికలు అందించాలని సీఎస్ సంజయ్ జాజు పేర్కొన్నారు.

# దేశంలో కేసీఆర్ కీలకం కాబోయే రోజులు దగ్గరలో ఉన్నాయి: కేటీఆర్

హైదరాబాద్,

గత ఎన్నికల్లో హైదరాబాద్‌లో కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలవలేదని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఈరోజు (శుక్రవారం) తెలంగాణ భవన్‌లో అంబర్‌పేట నేతల సమావేశంలో కాంగ్రెస్, బీజేపీపై మాజీ మంత్రి తీవ్ర విమర్శలు చేశారు. అడ్డమైన మాటలు, ప్రచారం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ఎప్పుడు ఎన్నిక వస్తుందా.. కేసీఆర్‌కు ఎప్పుడు ఓటు వేయాలా అని ప్రజలు ఎదురు చూస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో కరెంట్ లేక రైతులు గోస పడుతున్నారని.. ఎల్‌నినో అని 10 నెలల ముందే ప్రభుత్వాన్ని వాతావరణ నిపుణులు అప్రమత్తం చేశారని చెప్పారు.మేడిగడ్డ కూలిందని తప్పుడు ప్రచారం చేశారని కేటీఆర్ మండిపడ్డారు. రాహుల్ గాంధీని తీసుకువచ్చి కాళేశ్వరం కూలిందని అబద్ధపు మాటలు చెప్పించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మరన్నారు. కేసీఆర్‌పై విమర్శలు చేసేందుకు కాంగ్రెస్, బీజేపీ రెండూ ఒక్కటవుతాయని విమర్శించారు. రాష్ట్రంలో పాలన పిచ్చోడి చేతిలో రాయిలా ఉందంటూ వ్యాఖ్యానించారు.రేవంత్ రెడ్డి హడావుడి ఇంకా ఒక్క సంవత్సరమే అని... ఆ తర్వాత కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని మాజీ మంత్రి అన్నారు. తెలంగాణలో లూటీ పాలన నడుస్తోందని దుయ్యబట్టారు. మళ్లీ దేశంలో కేసీఆర్ కీలకం కాబోయే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. కాంగ్రెస్, బీజేపీయేతర పార్టీలు దేశంలో కీలకం కాబోతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు.

# ఖలిస్థాన్ పేరుతో బెదిరింపులు.. అమితాబ్ బచ్చన్, దిల్జిత్‌లే టార్గెట్.. ముంబైలో తీవ్ర కలకలం

### అమితాబ్ బచ్చన్ నివాసం, దిల్జిత్ కచేరీకి బెదిరింపులు

### బీఎంసీ, మేయర్ కార్యాలయాలకు వచ్చిన బెదిరింపు ఈమెయిల్

### ఖలిస్థాన్ పేరుతో గ్రెనేడ్, ఆత్మాహుతి దాడులు చేస్తామని హెచ్చరిక

### రంగంలోకి దిగిన ముంబై పోలీసులు, ఈమెయిల్ మూలాలపై దర్యాప్తు

### గతంలోనూ భద్రతా కారణాలతో దిల్జిత్ ఢిల్లీ కచేరీ రద్దు

బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్, ప్రముఖ గాయకుడు, నటుడు దిల్జిత్ దొసాంజ్‌లను లక్ష్యంగా చేసుకుని వచ్చిన ఓ బెదిరింపు ఈమెయిల్ ముంబైలో తీవ్ర కలకలం రేపింది. అమితాబ్ నివాసంపై గ్రెనేడ్ దాడికి, దిల్జిత్ సంగీత కచేరీలో ఆత్మాహుతి దాడికి పాల్పడతామంటూ ఆగంతకులు హెచ్చరించడంతో ముంబై పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు ప్రారంభించారు.'బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్' (బీఎంసీ) కార్యాలయంతో పాటు ముంబై మేయర్ రీతూ తవ్డే కార్యాలయానికి ఈ బెదిరింపు ఈమెయిల్ వచ్చింది. స్మిత్ జాన్సన్ అనే పేరుతో పంపిన ఈ మెయిల్‌కు ఖలిస్థాన్ అనే పదాన్ని సబ్జెక్టుగా పెట్టారు. ఇందులో జుహూలోని అమితాబ్ బచ్చన్ నివాసం 'జల్సా'పై గ్రెనేడ్లతో దాడి చేస్తామని పేర్కొన్నారు. అంతేకాకుండా నవంబర్ 27న మహాలక్ష్మి రేస్‌కోర్స్‌లో జరగనున్న దిల్జిత్ సంగీత కచేరీలో ఆత్మాహుతి దాడికి పాల్పడతామని హెచ్చరించారు. ఈ రెండు ప్రదేశాలతో పాటు కొన్ని పాఠశాలలు, మేయర్ కార్యాలయాన్ని కూడా టార్గెట్ చేస్తామని ఆ మెయిల్‌లో ఉంది.ఈమెయిల్ అందుకున్న వెంటనే అధికారులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు, బాంబ్ స్క్వాడ్ బృందాలు అమితాబ్ నివాసం వద్ద, కచేరీ జరగాల్సిన ప్రదేశంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టాయి. అయితే, తనిఖీల్లో ఎటువంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదని అధికారులు తెలిపారు. అయినప్పటికీ, దీనిని తీవ్రంగా పరిగణించిన పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు.ఇటీవల అక్టోబర్ 30న ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరగాల్సిన దిల్జిత్ కచేరీకి భద్రతా కారణాల దృష్ట్యా ఢిల్లీ పోలీసులు అనుమతి నిరాకరించిన విషయం తెలిసిందే. ఆ ఘటన జరిగిన కొద్ది రోజులకే ముంబైలో ఇలాంటి బెదిరింపు రావడం ఆందోళన కలిగిస్తోంది. ఈ ఈమెయిల్ ఎక్కడి నుంచి వచ్చింది? దీని వెనుక ఉన్నది ఎవరు? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇది నిజమైన బెదిరింపా? లేక ఆకతాయిల చర్యా? అనే విషయాన్ని తేల్చే పనిలో నిమగ్నమయ్యారు.

# నల్గొండలో పర్యాటక అభివృద్ధికి మహర్దశ!




మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చొరవతో పనగల్ అభివృద్ధికి కీలక ముందడుగు..
ఛాయా సోమేశ్వరాలయ అభివృద్ధికి రూ.20 కోట్ల నిధులు మంజూరు!
ఆలయ సమగ్ర సుందరీకరణకు, పరిసర ప్రాంతాల అభివృద్ధికి భారీగా నిధులు మంజూరు చేయించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కు కృతజ్ఞతలు తెలిపిన నగరపాలిక మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి...సమీప జలాశయాల అభివృద్ధితో పర్యాటక ప్రాంతంగా పనగల్‌కు కొత్త కళ.!
వారసత్వ, ఆధ్యాత్మిక, పర్యావరణ పర్యాటక కేంద్రంగా పనగల్‌ను తీర్చిదిద్దడమే లక్ష్యం..
పనగల్ ఆలయ అభివృద్ధితో నల్గొండ పర్యాటక రంగానికి మరింత ప్రోత్సాహం...
తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 311 ద్వారా అభివృద్ధి పనులకు పరిపాలనా ఆమోదం...భక్తులకు మెరుగైన సౌకర్యాలు.. పర్యాటకులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే దిశగా అడుగులు...పనగల్‌కు పర్యాటక శోభ! నల్గొండకు కొత్త గుర్తింపు..

## పానగల్ ఛాయా సోమేశ్వరాలయ అభివృద్ధికి రూ.20 కోట్లు మంజూరు



**అనూషనేత్రం అక్టోబర్ 23 నల్గొండ:-**

తెలంగాణ ప్రాచీన శిల్పకళా వైభవానికి ప్రతీకగా నిలిచిన ఛాయా సోమేశ్వరాలయాన్ని ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. ఆలయానికి యునెస్కో గుర్తింపు తీసుకువచ్చేందుకు కృషి చేస్తాం. ఈ నిధుల మంజూరుకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## కమీషన్ల కోసం కక్కుర్తి పడి కాళేశ్వరం పాలమూరు రైతుల పాలిట శాపంగా 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలన

పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టును పడావు పెట్టి రైతుల నోట్లో మట్టి కొట్టారు...లిబీఆర్ఎస్ నేతలపై ఎమ్మెల్యే జీఎంర్ నిప్పులు
కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టుకు వేల కోట్లు ఖర్చు పెట్టిన బీఆర్ఎస్ పాలకులు.. పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని మాత్రం నిర్లక్ష్యం చేసి పాలమూరు రైతులకు తీరని అన్యాయం చేశారని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి జీఎంర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై చూపిన శ్రద్ధలో కనీసం సగమైనా పాలమూరు ప్రాజెక్టుపై ఎందుకు చూపలేదని బీఆర్ఎస్ నాయకులను నిలదీశారు.కమీషన్ల ఆరోపణలతో కాళేశ్వరంఅసంపూర్తి పనులతో పాలమూరు రైతులకు కన్నీళ్లు! ఇదేనా బీఆర్ఎస్ పాలనలో రైతులకు దక్కిన న్యాయమని జీఎంర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవైపు కాళేశ్వరం ప్రాజెక్టులో నిర్మాణ వైఫల్యాలపై ప్రశ్నలు తలెత్తుతుంటే, మరోవైపు పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేయడం బీఆర్ఎస్ పాలకుల ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు.
పాలమూరు రైతుల ఓట్లు కావాలి.. కానీ వారి పొలాలకు నీళ్లు అందించాల్సిన బాధ్యత లేదా? అని ప్రశ్నించారు
ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన అప్పటి బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు తమ ప్రాంత రైతుల ప్రయోజనాల కోసం ఎందుకు గట్టిగా పోరాడలేదని నిలదీశారు. అధికారంలో ఉన్న పదేళ్లలో ప్రాజెక్టును పూర్తి చేయలేని నాయకులు ఇప్పుడు రైతుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.
పాలమూరు రైతుల సహనాన్ని చేతగానితనంగా భావించొద్దు! సాగునీటి కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న రైతులకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత గత పాలకులదేనని జీఎంర్ స్పష్టం చేశారు.
పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసినందుకు ప్రజలకు సమాధానం చెప్పాలని, కాళేశ్వరం ప్రాజెక్టుపై వచ్చిన అవినీతి ఆరోపణలపైనా వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాలమూరు రైతులకు సాగునీరు అందించడం, అసంపూర్తి ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లడం తమ ప్రభుత్వ ప్రాధాన్యమని పేర్కొంటూ, రైతుల ప్రయోజనాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని జీఎంర్ స్పష్టం చేశారు.

టీం జీఎంర్




# రైతుల వద్దకు వెళ్లి భూ సమస్యలను పరిష్కరించాలి,

### భూ సర్వే వివరాలను గ్రామసభల్లో చదివి వినిపించాలి, మహిళా సంఘాలు బంజరు భూముల్లో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవాలి, నీటిని పొదుపుగా వినియోగించుకోవాలి- జిల్లా కలెక్టర్- బి. చంద్రశేఖర్



**అన్వేషణేత్రం నల్గొండ జిల్లా అక్టోబర్ 23:-**

రైతుల భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులతో ముఖాముఖి మాట్లాడి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. భూములకు సంబంధించిన సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చని ఆయన సూచించారు. మహిళా సంఘాలు బంజరు భూముల్లో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకొని విద్యుత్‌ను విక్రయించడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, పశువుల ద్వారా గోబర్ గ్యాస్ తయారీని ప్రోత్సహించాలని తెలిపారు. శుక్రవారం ఆయన దేవరకొండ నియోజకవర్గంలోని చందంపేట మండలం, పొగిళ్ల, కంబాలపల్లి గ్రామాల్లో భూ సర్వే నిర్వహించిన ప్రాంతాలను సందర్శించారు. శుక్రవారం సూర్యోదయానికి ముందే క్షేత్రస్థాయికి చేరుకున్న ఆయన రైతులతో నేరుగా మాట్లాడి భూ సర్వే వివరాలు, భూముల విస్తీర్ణం, రికార్డులు, అభ్యంతరాల గురించి అడిగి తెలుసుకున్నారు.
పొగిళ్ల గ్రామంలో సర్వే నంబర్ 2లో 1,066 ఎకరాల భూమిని సర్వే చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. గ్రామంలో వాస్తవంగా సాగులో ఉన్న భూమి, అసైన్డ్ భూములు , భూములపై హక్కులు కలిగిన వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. భూ సర్వేకు సంబంధించిన వివరాలను గ్రామంలో ప్రదర్శించాలని, అవసరమైతే గ్రామసభలో చదివి వినిపించాలని ఆదేశించారు.
ఇప్పటివరకు వచ్చిన అభ్యంతరాలు , వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలేమిటని అధికారులను ప్రశ్నించారు. మొత్తం 30 అభ్యంతరాలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. భూముల రికార్డులు, పట్టాదారు పాసుపుస్తకాలు, పహాణీ వివరాలు, క్షేత్రస్థాయిలో ఉన్న భూమి విస్తీర్ణాన్ని సరిపోల్చి పరిశీలించాలని సూచించారు. భూములపై అభ్యంతరాలు వ్యక్తం చేసే రైతులు తమకు సంబంధించిన ధ్రువపత్రాలను చూపించాలని తెలిపారు.



అసైన్డ్ భూములను చట్టవిరుద్ధంగా అమ్మడం, కొనడం చేయకూడదని స్పష్టం చేశారు. సర్వే వివరాలను పారదర్శకంగా ప్రజలకు తెలియజేసి, అభ్యంతరాలను పరిశీలించిన అనంతరం సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.
రైతులతో చర్చించి భూ సమస్యలను పరిష్కరించేందుకు కంబాలపల్లి రైతు వేదికలో రైతులతో కలెక్టర్ సమావేశమయ్యారు. సర్వే నంబర్ల వారీగా భూ సర్వే ఎంతవరకు పూర్తయింది, క్షేత్రస్థాయిలో పరిశీలన జరిగిందా, ఇంకా ఎన్ని సర్వేలు చేయాల్సి ఉందని అధికారులను అడిగి తెలుసుకున్నారు.
సర్వే నంబర్ 37, 50లకు సంబంధించిన సర్వే వివరాలను పరిశీలించి, పూర్తయిన సర్వే వివరాలను గ్రామసభల్లో ప్రదర్శించాలని సూచించారు. సర్వే రికార్డుల్లో ఉన్న వివరాలు, పహాణీలో నమోదైన పేర్లు, వాస్తవంగా భూములు అనుభవిస్తున్న రైతుల వివరాలను సరిపోల్చాలని ఆదేశించారు. వచ్చిన అభ్యంతరాలను క్షుణ్ణంగా పరిశీలించి, మిగిలిన సర్వే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు.
భూముల విస్తీర్ణంలో హెచ్చుతగ్గులు ఉన్నా, రికార్డుల్లో తేడాలు కనిపించినా సంబంధిత రైతులు, అధికారులు కలిసి చర్చించుకోవాలని సూచించారు. అన్నదమ్ములు, ఇతర భూహక్కుదారుల మధ్య సమస్యలు ఉంటే పరస్పరం కూర్చొని మాట్లాడుకొని పరిష్కరించుకోవాలని అన్నారు. అన్ని వివరాలు సక్రమంగా ఉన్నవారికి నిబంధనల ప్రకారం పట్టాదారు పాసుపుస్తకాలు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో నీటిని పొదుపుగా వాడుకోవాలని,
ఎల్‌నినో ప్రభావం కారణంగా వాతావరణ పరిస్థితుల్లో మార్పులు, వర్షాలపై ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. భూగర్భ జలాలు తగ్గే పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పంటలకు అవసరమైన నీటిని మాత్రమే వినియోగించాలని, ప్రతి నీటి చుక్కను పొదుపు చేయాలని తెలిపారు.
నీటి లభ్యతను దృష్టిలో పెట్టుకొని తక్కువ నీటితో సాగు చేయగల పంటలు, కూరగాయల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. పశుసంపదను కాపాడుకుంటూ, అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంచుకోవాలని అన్నారు.
మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదగాలని
గ్రామాల్లో అందుబాటులో ఉన్న బంజరు భూములను ఉపయోగించుకొని మహిళా సంఘాలు సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకునే అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసి విక్రయించడం ద్వారా మహిళా సంఘాలు ఆదాయాన్ని పెంచుకొని ఆర్థికంగా బలోపేతం కావచ్చని తెలిపారు.
అలాగే పశువుల పేడతో గోబర్ గ్యాస్ తయారు చేసుకొని ఇంధన అవసరాలను తీర్చుకోవడంతో పాటు వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. రైతులు, గ్రామీణ ప్రజలు అనవసర ఖర్చులను తగ్గించుకొని, పొదుపు అలవాటును పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్,దేవరకొండ సబ్ కలెక్టర్ కరోలియన్ చింగ్ థియాన్ మావి, ల్యాండ్ సర్వే ఏడి దేవరాజ్ , తహసిల్దార్ సత్యనారాయణ, సర్పంచ్ జటా జైహింద్ నాయక్ , మండల సర్వేయర్లు శ్రీనివాస్,హరీష్, కంబాలపల్లి సర్పంచ్ గోవిందు,
రైతులు, గ్రామస్తులు కలెక్టర్ వెంట ఉన్నారు .

## ప్రతి పట్టభద్రుడి ఓటు నమోదు చేయించే బాధ్యత కాంగ్రెస్ శ్రేణులదే





నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల మీాజ ఎన్నికల్లో రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారిని భారీ మెజార్టీతో గెలిపించాలి తుంగతుర్తి శాసనసభ్యులు శ్రీ మందుల సామేల్ గారి ఆదేశాల మేరకు తుంగతుర్తి మండల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల రివ్యూ మీటింగ్ లో పిలుపునిచ్చిన ఆత్మ కమిటీ చైర్మన్ పానుగంటి నరసింహారెడ్డి, తుంగతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేగటి రవి
ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, చీూఖ× కార్యకర్తల భాగస్వామ్యంతో పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని , పార్టీ నాయకులు ,కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, యువజన కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిండి ఆయకట్టు పంటలను కాపాడేందుకు కల్వకుర్తి నీటిని తక్షణమే విడుదల చేయాలి

### నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఎమ్మెల్యే బాలు నాయక్ విజ్ఞప్తి

### పంటలు ఎండిపోకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరిన ఎమ్మెల్యే



**దేవరకొండ:**

తీవ్ర వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావంతో డిండి రిజర్వాయర్‌లో నీటి నిల్వలు పూర్తిగా అడుగంటిపోవడంతో ఆయకట్టు పరిధిలోని పంటలను కాపాడేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా డిండి రిజర్వాయర్‌కు వెంటనే నీటిని విడుదల చేసి, పంటలు ఎండిపోకుండా రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు.
ఎండుతున్న పంటలను కాపాడేందుకు తక్షణ చర్యలు
వర్షాభావ పరిస్థితుల కారణంగా డిండి ప్రాజెక్టు పరిధిలో నీటి కొరత తీవ్రంగా ఉందని, దీంతో ఆయకట్టు కింద సాగు చేసిన పంటలకు సాగునీరు అందక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే పంటలపై వర్షాభావ ప్రభావం పడుతున్న నేపథ్యంలో ఆలస్యం జరిగితే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని వివరించారు.

**అధికారులకు ఆదేశాలు జారీ చేయాలి**

రైతాంగ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా డిండి రిజర్వాయర్‌కు నీటిని విడుదల చేసేలా సంబంధిత అధికారులకు తక్షణమే ఆదేశాలు జారీ చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ఎమ్మెల్యే బాలు నాయక్ కోరారు. ఆయకట్టు రైతులకు సాగునీరు అందించి పంట నష్టాన్ని నివారించేందుకు అత్యవసర ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం సత్వర నిర్ణయం తీసుకుని, డిండి ఆయకట్టు పరిధిలోని పంటలను కాపాడేందుకు అవసరమైన నీటిని విడుదల చేయాలని ఎమ్మెల్యే బాలు నాయక్ కోరారు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్: గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# పునర్విభజనతో ఆర్థిక భారం




దేశ రాజకీయాలు రసకందాయంలో పడ్డాయి. ఇరాన్ యుద్ధం వలన దేశం లో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి, ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యం లో కేంద్రంలోని పాలక, ప్రతిపక్షాలు విమర్శలు, ప్రతి విమర్శలతో రాజకీయాలకు పదును పెడుతున్నాయి. దురదృష్టవశాత్తూ జెన్ జీలకు కూడా ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలు పట్టడం లేదు. సిఇసి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా కోసం ఒకవైపు సిజెపి, మరోవైపు ఇండీ కూటమి ఎన్‌డిఎ ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడిని కొనసాగిస్తూ, నిరసనలతో దేశ రాజధానిలోను, ఇతర రాష్ట్రాల్లోను తమ ఆందోళనలను ఉధృతం చేస్తుండగా, మరొక వైపు కేంద్ర ప్రభుత్వం ప్రత్యర్థులను కట్టడి చేయడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. ఇంతకు ముందే జంతర్ మంతర్ వద్ద నీట్ పేపర్ లీకేజీ వ్యవహారానికి సంబంధించి, కాక్రోచ్‌లు నిర్వహించిన ఉద్యమానికి స్పందించి కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చేత రాజీనామా చేయించి, సోనమ్ వాంగ్‌చుక్ చేత నిరాహార దీక్ష విరమింప చేసిన కేంద్ర ప్రభుత్వ పెద్దలపై మరోసారి ఒత్తిడి పెంచి, ఇప్పుడు సిఇసి జ్ఞానేశ్ కుమార్ చేత రాజీనామా చేయించాలని వైరి పక్షాలు పట్టుబడుతున్నాయి. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విషయంలో బొద్దింకల ఉద్యమాన్ని పరిగణనలోకి తీసుకున్న కేంద్ర ప్రభుత్వ పెద్దలు ప్రస్తుతం సిఇసి విషయంలో తలెత్తిన నిరసన జ్వాలలను పట్టించుకోవడం లేదు. జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న సిజెపి, ప్రతిపక్షాల ఆందోళనలను అణచివేయడానికే ఎన్‌డిఎ ప్రభుత్వం మొగ్గు చూపడం గమనార్హం. మ్యాప్‌లుచూడండి ాశ్రీంశీ =ఘుఽ – ముంబైకు బిష్ణోయ్ గ్యాంగ్ ముప్పు ాఽజవతీఱంవఎవత్ మరిన్ని కనుగొనండి ఎగ్జిక్యూటివ్ చూడండి స్థానిక పొందండి మ్యాప్‌లు చూడండి ప్రత్యర్థుల ఆందోళనలకు లొంగిపోతే కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ట దెబ్బతినడమే కాకుండా తాము వారు చేసిన ఆరోపణలను అంగీకరించినట్టే అవుతుందని భావించి ఉండవచ్చు. అందుకే ఈ నిరసనలను పట్టించుకోకుండా, పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి డీలిమిటేషన్ బిల్లుతోపాటు, మహిళలకు చట్టసభల్లో మూడో వంతు రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకున్న నిర్ణయానికి ఆమోద ముద్ర వేయించుకోవాలని ప్రయత్నిస్తున్నది. ఈ బిల్లులు ప్రస్తుతం జరుగుతున్న సిజెపి, విపక్షాల నిరసనల నుండి దారి మళ్ళించడానికా? లేక ప్రతిపక్షాలు మహిళల రిజర్వేషన్లకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాయని ప్రజల్లో దురభిప్రాయం కలిగించడానికా? అనే అంశాలను పక్కనబెడితే డీలిమిటేషన్ బిల్లును, మహిళల రిజర్వేషన్ల బిల్లుతో ముడిపెట్టి, తాము అనుకున్న లక్ష్యం సాధించడానికే సన్నద్ధమవుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. గతంలో డీలిమిటేషన్ బిల్లుపై వ్యతిరేక గళం వినిపించిన స్టాలిన్ నేతృత్వంలోని డిఎంకె ప్రస్తుతం ఎన్‌డిఎకు దగ్గరవుతున్న సూచనలు అగుపిస్తున్నాయి. తృణమూల్ కాంగ్రెస్ నుండి చీలిన పలువురు ఎంపిలు, ఇతర పార్టీలకు చెందిన సభ్యులు ఈ బిల్లులను గట్టెక్కించడంలో సహకరిస్తారనే సంకేతాలు వెలువడుతున్నాయి. 2011 జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయని, పార్లమెంటు లోను, కేంద్రంలోను దక్షిణాది రాష్ట్రాల ప్రాభవం తగ్గి, ఉత్తరాది రాష్ట్రాలు ఆధిపత్యం చెలాయిస్తాయనే వాదన సత్యదూరం కాదు. అయితే లోక్‌సభతోపాటు అన్ని రాష్ట్రాల చట్టసభల సీట్లను 50 శాతం పెంచి పునర్విభజన చేపట్టడం కొంతలోకొంత ఉపశమనం కలిగించే చర్య అయినప్పటికీ, ఇది పూర్తి స్థాయిలో సంతృప్తి కలిగించే చర్య మాత్రం కాబోదు. పథకాలుచూడండి మరిన్ని కనుగొనండి చట్టాలు తెలుసుకోండి పథకాలు చూడండి రాజకీయాలు చూడండి ాశ్రీంశీ =ఘుఽ – నిద్ర వీడి.. నిప్పు కణాలైతేనే! ప్రతిపక్షాలు సూచించిన విధంగా డీలిమిటేషన్ బిల్లు పక్కన బెట్టి, ఇప్పుడున్న 543 స్థానాల్లోనే మహిళలకు ప్రాతినిధ్యం కల్పించడానికి కేంద్రం అంగీకరించదు. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ జరిగితే ఉత్తరాది రాష్ట్రాలు సీట్ల విషయంలో అధికంగా లబ్ధి పొందుతాయి. దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయి. ఉత్తరాది ప్రాబల్యం పెరిగితే దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గి, తీవ్ర వివక్షకు గురయ్యే అవకాశాలున్నాయి. నిజానిజాల సంగతి ఎలా ఉన్నా, ఇప్పటికే కేంద్రం దక్షిణాది రాష్ట్రాలనుండి అధిక మొత్తంలో పన్నులు గుంజి, దక్షిణాదికి లాంఛనంగా నాలుగు మెతుకులు విదుల్చుతూ, ఉత్తరాదికి మేలు చేస్తున్నదనే వాదన విస్తృతంగా వ్యాప్తిలో ఉంది. డీలిమిటేషన్ బిల్లుతో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే విమర్శలు జోరందుకోవడంతో అప్రమత్తమైన కేంద్రం అన్ని రాష్ట్రాల అసెంబ్లీ, లోక్‌సభ సీట్లను 50 శాతం పెంచుతామని ప్రకటించింది. అయితే కేంద్రం ప్రవేశపెట్టిన డీలిమిటేషన్ బిల్లులో ఈ విషయమై స్పష్టత కొరవడిందని ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ గతంలోనే నిలదీసింది. అయితే గతంలో ప్రవేశపెట్టిన బిల్లులోని అంశాలను మారుస్తారా? లేక యథాతథంగా బిల్లును ప్రవేశపెడతారా? కాంగ్రెస్ కోరినట్టు ప్రతిపక్షాలతో సంప్రదిస్తారా? అనే విషయాలపై సందిగ్ధత తొలగితే కాని, ఈ అంశంపై పూర్తి స్థాయిలో స్పష్టత రాదు. చట్టాలుతెలుసుకోండి మరిన్ని కనుగొనండి ఎన్నికల సమాచారం చూడండి దినపత్రికలు చదవండి స్థానిక వార్తలు చదవండి ాశ్రీంశీ =ఘుఽ – పూలను కలిపే పండుగ ,మనుషలను విడదీసే కులం ాఽజవతీఱంవఎవత్ ప్రస్తుతం దేశంలో పెద్ద రాష్ట్రమైన ఉత్తర ప్రదేశ్‌కు తెలుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు లోక్‌సభ లో 55 సీట్ల వ్యత్యాసముంది. మరో తెలుగు రాష్ట్రమైన తెలంగాణ విషయంలో 63 సీట్ల వ్యత్యాస ముంది. తమిళనాడుతో పోల్చిచూస్తే ప్రస్తుత యుపి లోక్ సభ సీట్లు 41 సీట్లు అధికం. జనాభా ప్రాతిపదికన కాకుండా అన్ని రాష్ట్రాలకు 50 శాతం సీట్లు పెంచితే ఆంధ్ర, యుపిల మధ్య 82 సీట్లు, తెలంగాణాతో పోల్చి చూస్తే 94 సీట్లు, తమిళనాడు, యు.పి ల మధ్య 61 సీట్ల వ్యత్యాసముంటుంది. ఏ విధంగా చూసినా పెద్ద రాష్ట్రాల్లో సీట్ల సంఖ్య భారీగా పెరిగే అవకాశాలున్నాయి.

## బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర లాభాలు 23 శాతం వృద్ధి

**ముంబయి :**

ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బిఒఎం) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికం (క్యూ2)లో 23 శాతం




వృద్ధితో రూ.1,633 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. మొండి బాకీలు తగ్గడంతో పాటుగా నికర వడ్డీ ఆదాయం పెరగడంతో మెరుగైన ఫలితాలను నమోదు చేయగలిగింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.1,327 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో రూ.6,017 కోట్లుగా ఉన్న వడ్డీ ఆదాయం.. గడిచిన క్యూలో రూ.7,128 కోట్లకు పెరిగింది. 2025 సెప్టెంబర్ ముగింపు నాటికి బిఒఎం స్థూల నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎ) 1.72 శాతానికి పరిమితమయ్యాయి. గతేడాది ఇదే సమయం నాటికి 1.84 శాతం జిఎన్‌పిఎ నమోదయ్యింది. నికర నిరర్థక ఆస్తులు 0.2 శాతం నుంచి 0.18 శాతానికి తగ్గాయి.

## రెండో రోజూ మార్కెట్లకు నష్టాలు

**ముంబయి :**

చైనా, అమెరికా మధ్య నెలకొన్న నూతన వాణిజ్య ఆందోళనలు, టారిఫ్‌ల పెంపు భయాలు మార్కెట్లను ఒత్తిడికి గురి చేస్తోన్నాయి. భారత ఆర్థిక వ్యవస్థలోనూ ఎలాంటి సానుకూల అంశాలు కానరాకపోవడంతో ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గు చూపడంతో వరుసగా రెండో రోజూ సూచీలు నష్టాలను చవి చూశాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 297 పాయింట్లు లేదా 0.36 శాతం పతనమై 82,030కు పడిపోయింది. అదే బాటలో ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 81.85 పాయింట్లు లేదా 0.32 శాతం నష్టంతో 25,145 వద్ద ముగిసింది. బిఎస్‌ఇలో బజాజ్ ఫినాన్స్, ట్రెంట్, టాటా స్టీల్, బిఇఎల్ సూచీలు అధిక నష్టాలను చవి చూడగా.. టెక్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంక్, పవర్ గ్రిడ్, హెచ్‌యుఎల్ సూచీలు లాభాలను ఆర్జించిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. మిడ్‌క్యాప్ సూచీ 0.75 శాతం, స్మాల్ క్యాప్ 0.89 శాతం చొప్పున నష్టపోయాయి.

# రెండు అమెరికా కంపెనీలకు భారత సంతతి సిఇఓల నియామకం

**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఒ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఒ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ళ శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఒగా బాధ్యతలు చేపట్టనున్నారు. రెండో కంపెనీ చికాగో %ళౌరి% ముంబై: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఒ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా**

చందా తెలంగాణ వార్తలు వీడియో వార్తలు సేవ ఆంధ్రప్రదేశ్ వార్తలు ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ వార్తల వీడియోలు స్థానిక టూర్ ప్యాకేజీలు టిమొబైల్ సిఇఒగా శ్రీనివాస్ ఐఐఎం అహ్మదాబాద్ ఆలుమ్నస్ గోపాలన్, ప్రస్తుతం టిమొబైల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా పని చేస్తున్నారు. 2020 నుండి కంపెనీని నడిపించిన మైక్ సీవర్ట్, కొత్తగా రూపొందించిన వైస్ చైర్మన్ స్థానంలోకి మారుతున్నారు. టిమొబైల్ తదుపరి సిఇఒగా బాధ్యతలు చేపట్టడం గౌరవంగా భావిస్తున్నానని గోపాలన్ లింక్డ్ఇన్‌లో ప్రకటించారు. వినియోగదారులకు కొత్త రీతిలో సేవలందించడానికి సాహసోపేత మార్పులు చేయడం తనకెంతో ఇష్టమైందని అన్నారు. గోపాలన్ వృత్తి జీవితంలో అనేక దేశాలు, రంగాలలో పనిచేసిన అనుభవం ఉంది. హిందుస్తాన్ యూనిలివర్‌లో మేనేజ్‌మెంట్ ట్రైనీగా ప్రారంభించి, భారతి ఎయిర్‌టెల్, వోడాఫోన్, కాపిటల్ వన్, డాయ్చ్ టెలికాం వంటి కంపెనీల్లో సీనియర్ పాత్రలు నిర్వహించారు. జర్మనీలో మొబైల్ మార్కెట్ షేర్ రికార్డు సాధించి, ఫైబర్ నెట్‌వర్క్‌ను కోట్ల హెూమ్‌లకు విస్తరించారు. టిమొబైల్‌లో 5జి, ఎఐ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కార్యక్రమాలను నడిపించారు. ఈ సందర్భంగా సీవర్ట్ మాట్లాడుతూ.. గోపాలన్‌ను అత్యంత నై పుణ్యవంతుడు,





**అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఒ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ళ శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఒగా బాధ్యతలు చేపట్టనున్నారు.**

రెండో కంపెనీ చికాగో కేంద్రంగా ఉన్న బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్, దీనికి రాహుల్ గోయల్ (49) అక్టోబర్ 1 నుండి కొత్త సిఇఒగా బాధ్యతలు స్వీకరించనున్నారు. – 'మిత్ర మండలి' అందరినీ నవ్విస్తుంది మరిన్ని కనుగొనండి సాంకేతిక గాడ్జెట్లు ప్రభుత్వ ఉద్యోగాలకు కోచింగ్ ఈ-పేపర్ చందా ఈ-పేపరు అద్భుత అవగాహనతో ఉన్న వ్యక్తి అని పేర్కొన్నారు. %ాశ్రీంశీ =ఘుఽ% – 'మిత్ర మండలి' అందరినీ నవ్విస్తుంది మోల్సన్ కూర్స్ సిఇఒగా రాహుల్ అమెరికాలో బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్ రాహుల్ గోయల్‌ను అక్టోబర్ 1 నుండి నూతన అధ్యక్షుడు, సిఇఒగా నియమించింది. 49 ఏళ్ళ గోయల్, గేవిన్ హాటర్స్‌లే స్థానంలో బాధ్యతలు చేపడుతున్నారు. భారతీయుడైన గోయల్ మైసూర్‌లో ఇంజనీరింగ్ చదివి, డెన్వర్‌లో బిజినెస్ స్టడీస్ కోసం అమెరికాకు వెళ్లారు. గోయల్‌కు అమెరికా, బ్రిటన్, భారత్‌లో కూర్స్, మోల్సన్ బ్రాండ్లలో అనుభవం ఉంది. మోల్సన్ కూర్స్ బోర్డు చైర్మన్ డేవిడ్ కూర్స్ మాట్లాడుతూ, సిఇఒ వారసత్వ ప్రక్రియ తర్వాత రాహుల్ సరైన అనుభవం, విజన్ సంస్థ తదుపరి వృద్ధికి దోహదం చేస్తుందని స్పష్టమైందని అన్నారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్: గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

**బిజినెస్..**

## రూపాయి చారిత్రాత్మక పతనం

### డాలర్‌తో పోల్చితే 88.80కు క్షీణత

**ముంబయి :**

అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ ఆల్‌టైం కనిష్ట స్థాయికి పడిపోయింది. రూపాయి చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో ఇంట్రాడేలో 88.81కు పతనమయ్యింది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం నెలకొనడంతో రూపాయిపై ఒత్తిడి నెలకొందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం, స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, ఎఫ్‌ఐఐలు తరలిపోవడం తదితర పరిణామాలు దేశీయ కరెన్సీని రికార్డ్ కనిష్టానికి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 12 పైసలు పతనమై 88.80కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.81 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం సెప్టెంబర్ 30న 88.80 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది.



# పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి

వరంగల్ జిల్లా టైగర్ దమ్మున్న బీసీ లీడర్-మాజీ ఎమ్మెల్సీ శ్రీ కొండా మురళన్న గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు..
ఈ రోజు ఒక వ్యక్తి పుట్టినరోజు కాదు,
ఒక శకం పుట్టినరోజు!
అడవికి రాజు సింహం అయితే,
వరంగల్ గడ్డకు రాజు మాకొండా మురళన్న!
పేదోడి కన్నీరు తుడిచే చేయి నీది,
బలహీనుడికి అండగా నిలబడే గుండె నీది,




న్యాయం కోసం గర్జించే గొంతు నీది!
మా అన్న, మా బాస్, మా నాయకుడు,
మా బలం, మా భరోసా మాకు కొండంత అండ
నువ్వు నూరేళ్లు ఇలాగే పులిలా గర్జిస్తూ,
పేదల పెన్నిధిగా ఉండాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నాను..
జన్మదిన శుభాకాంక్షలు మురళన్న...
మీ.. సిలివేరు అనిల్
యువజన కాంగ్రెస్ కొండా యువసేన రాష్ట్ర నాయకులు



పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వరంగల్ జిల్లా టైగర్ మాజీ ఎమ్మెల్సీ జన హృదయ నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ గారు






## పుట్టినరోజు శుభాకాంక్షలు

కొండ మురళి అన్న పులి టైగర్ ఇలాంటి బర్త్డే ఎన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ
. గుండు లక్ష్మణ్ వర్మ

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలి : కోనేటి నరసింహ



### రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్

నల్గొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించి ఓటరు నమోదు ప్రక్రియలో అర్హులైన పట్టభద్రులందరూ పాల్గొని తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

ఓటరు నమోదు కోసం దరఖాస్తు చేసుకునేందుకు చివరి తేదీ 06-11-2026 అని తెలిపారు. గడువు ముగిసేలోపు అవసరమైన పత్రాలను సిద్ధం చేసుకుని దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు.

### దరఖాస్తుకు అవసరమైన పత్రాలు

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకునే వారు తమ డిగ్రీ సర్టిఫికెట్ లేదా పట్టభద్రతను ధ్రువీకరించే సంబంధిత పత్రం, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫొటోతో పాటు సంబంధిత ఓటరు నమోదు దరఖాస్తు ఫారాన్ని సిద్ధం చేసుకోవాలని కోనేటి నరసింహ సూచించారు. దరఖాస్తు సమర్పించే సమయంలో అవసరమైన వివరాలను సక్రమంగా నమోదు చేసి, సంబంధిత అధికారుల సూచనల ప్రకారం పత్రాలను సమర్పించాలని తెలిపారు.

ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతుకను వినిపించేందుకు ఓటు హక్కు ఒక ముఖ్యమైన సాధనమని ఆయన అన్నారు. పట్టభద్రులు సామాజిక, విద్యా, ఉద్యోగ సంబంధిత సమస్యలను చట్టసభల్లో ప్రస్తావించే ప్రతినిధులను ఎన్నుకునే ప్రక్రియలో భాగస్వాములు కావాలని కోరారు. ఓటరు నమోదుపై అవగాహన పెంచుతూ తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, పరిచయస్తుల్లో అర్హులైన పట్టభద్రులకు కూడా సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

చివరి తేదీ వరకు వేచి చూడకుండా ముందుగానే దరఖాస్తు చేసుకోవడం మంచిదని పేర్కొంటూ, అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య బలోపేతానికి సహకరించాలని కోనేటి నరసింహ పిలుపునిచ్చారు.

"ఓటు హక్కు మన జన్మహక్కు. ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకుని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి" అని ఆయన విజ్ఞప్తి చేశారు.

## అర్హులైన ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తూ.. ఇందిరమ్మ ఇళ్లతో గూడు కల్పిస్తున్న మంత్రి సీతక్క గారికి., రేవంతన్న సర్కార్ కి ధన్యవాదాలు. ప్రజా ప్రభుత్వంలో పేదల కలలు నిజమవుతున్నాయి

పేదల కష్టాలు ఎరిగిన నేత, నిరంతరం ప్రజాక్షేమమే ధ్యేయంగా పనిచేసే మన మంత్రి సీతక్క గారికి ధన్యవాదాలు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి మా కుటుంబానికి శాశ్వత నీడను కల్పించినందుకు మీ రుణం ఎప్పటికీ తీర్చుకోలేము

అడిగిన వెంటనే ఆదరించే ఆపద్బాంధవు.. ఇందిరమ్మ ఇళ్లతో పేదల ఇంట ఆనందం నింపిన మన మంత్రి సీతక్క గారికి హృదయపూర్వక ధన్యవాదాలు.

సొంత గూడు లేక ఎన్నో ఏళ్లుగా మేము పడుతున్న ఇబ్బందులను దూరం చేస్తూ, ఇందిరమ్మ ఇల్లు అందించి మా జీవితాల్లో కొత్త వెలుగులు నింపిన మంత్రి సీతక్క గారికి మా కుటుంబం తరపున ప్రత్యేక ధన్యవాదములు

భూక్య కుమార్
యూత్ కాంగ్రెస్ మంగపేట సోషల్ మీడియా కోఆర్డినేటర్
సీతక్క సైన్యం



# దసరా పండుగ సందర్భంగా నా బస్తీ వాసులకు, పాత బస్తీ వాసులకు, మన అమ్మలందరికీ ఆత్మీయంగా దసరా చీరలను పంపిణీ చేయడం జరిగింది





మీ అందరి ప్రేమాభిమానాలు, ఆశీస్సులు ఎల్లప్పుడూ నాకు ఇలాగే ఉండాలని కోరుకుంటూ, ప్రతి పండుగను మీతో కలిసి ఆనందంగా జరుపుకోవడం నాకు ఎంతో సంతోషంగా ఉంది.
మీ ఆప్యాయతే నా బలం మీ సేవే నా లక్ష్యం
ఇట్లు,
కొండకింది పుష్పారెడ్డి
చైర్మన్, కూకట్‌పల్లి అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ

## ఎల్ నినో వచ్చినా రేషన్ ఆగదు




పేదల ఆకలి తీర్చడమే మా లక్ష్యం
3.42 కోట్ల ప్రజలకు ఆహార భద్రత కల్పించడమే లక్ష్యం
14 నెలలకు సరిపడా ఆహార ధాన్యాల నిల్వలకు ప్రణాళిక
ఎల్నినో ప్రభావం ఉన్నా రేషన్ సరఫరాకు అంతరాయం ఉండదు
2027 సెప్టెంబరు వరకు సరఫరా జయ్యం నిల్వల సమీకరణ
నెలకు 2.38 లక్షల టన్నుల బియ్యం అవసరాలకు ప్రణాళిక
అనుమాండ్ల తిరుపతి రెడ్డి
మార్కెట్ కమిటీ చైర్మన్ -తొర్రూర్

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారి కృషితో నల్గొండ జిల్లా పానగల్‌లోని చారిత్రక ఛాయా సోమేశ్వరాలయ సమగ్ర అభివృద్ధి కోసం రూ.20 కోట్లు మంజూరు..

కాంతి, నీడల అద్భుత సమ్మేళనంతో శివలింగంపై నిరంతర ఛాయ పడేలా నిర్మించిన ఈ ఆలయం తెలంగాణ ప్రాచీన శిల్పకళా వైభవానికి, నిర్మాణ చాతుర్యానికి నిదర్శనమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు పేర్కొన్నారు.

ఆలయాన్ని అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని, ముఖ్యమంత్రి సహకారంతో యునెస్కో గుర్తింపు సాధించే దిశగా కృషి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.





# పత్రిక కథనానికి అద్భుత స్పందన.. గూడెప్పాడ్‌లో ప్రారంభమైన సీసీ రోడ్డు పనులు!





(గూడెప్పాడ్ - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 23, 2026)

హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ గ్రామంలో అంతర్గత రోడ్ల అధ్వాన పరిస్థితి, అసంపూర్తి నిర్మాణాలపై దినపత్రిక'లో ప్రచురితమైన ప్రత్యేక కథనానికి అధికార యంత్రాంగం తక్షణమే స్పందించింది. గ్రామంలోని కేసీఆర్ కాలనీ-2 మరియు 6, 7 వార్డు ఎస్సీ కాలనీల్లో గతంలో నిలిచిపోయిన సీసీ రోడ్డు పనులను అధికారులు శుక్రవారం పునఃప్రారంభించారు.

పత్రిక కథనం ప్రచురితమైన వెంటనే సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లు తక్షణమే స్పందించి రంగంలోకి దిగారు. రోడ్డు నిర్మాణ ప్రదేశాల్లో జేసీబీలు, ట్రాక్టర్ల సహాయంతో పాత శిథిలాలను తొలగించి, మార్గాన్ని చదును చేసే పనులను వేగవంతం చేశారు.

ఏళ్లుగా తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్న రహదారి సమస్యపై దినపత్రిక' ద్వారా నిష్పాక్షికంగా కథనం ప్రచురించి, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పనులు ప్రారంభమయ్యేలా చేసినందుకు స్థానిక ప్రజలు, వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ రోడ్డు నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి, తమ ప్రయాణ కష్టాలను పూర్తిగా తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు





(ఆత్మకూరు - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 23, 2026)

ఆత్మకూరు మండలంలో ఇటీవల మృతి చెందిన ఉప్పుల లింగమూర్తి, గంటా ప్రమీల కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు పరామర్శించారు. శనివారం వారి స్వగృహాలకు వెళ్లిన ఆయన, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆప్తులను కోల్పోయి తీరని దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి, యువమోర్చా జిల్లా అధ్యక్షుడు పున్నం వేణు, జిల్లా నాయకులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్,మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, టీంగిలికారి సత్యనారాయణ, ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ శంకర్, సముద్రాల రవి, బయ్య పైడి, పీసాల సాంబయ్య, పిట్టల స్వామి, కుక్కల కుమారస్వామి, పాయిరాల రాజేందర్, బూర దశరథం, భాషబోయిన రాజేందర్ మరియు మృతుల కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఎమ్ ఆర్ పి ఎస్ జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ మరియు. రాష్ట్ర అధ్యక్షులు కేదాసి మోహన్ మాదిగ ఆదేశాల మేరకు. ఎమ్ ఆర్ పి ఎస్ గ్రామ మండల నిర్మాణ భాగంలో ఈరోజు తుంగతుర్తి నియోజకవర్గం లో నూతనకల్ మండల కేంద్రంలో తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ పాల్వాయి సూరయ్య మాదిగతో . చర్చించి నియోజకవర్గంలో ఎమ్ ఆర్ పి ఎస్ . గ్రామ నిర్మాణం మండల కమిటీలు ఏర్పాటు చేయాలని. జిల్లా ఇంచార్జ్ మేళ్లచెరువు ముక్కంటి మాదిగ పాల్గొన్నారు . జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ చింతాబాబు మాదిగ. జాతీయ ఉపాధ్యక్షులు కనుక జానయ్య మాదిగ పాల్గొన్నారు




# పది నెలల పాటు తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు

## నీటి వృథాను అరికట్టి ప్రతి చుక్కను ఒడిసిపట్టాలి : జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

**నల్లగొండ /దేవరకొండ, సెప్టెంబర్ 23 ( అన్వేషనేత్రం ):**





రానున్న పది నెలల పాటు గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సర్పంచులు, గ్రామ కార్యదర్శులను ఆదేశించారు. పైపులైన్ల లీకేజీలను అరికట్టి, నీటి వృథా లేని గ్రామాలుగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రతి నీటి చుక్కను పొదుపుగా వినియోగిస్తూ, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు.

దేవరకొండలో శుక్రవారం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఎల్‌నినో ప్రభావం, తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సర్పంచులు, గ్రామ కార్యదర్శులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వాతావరణ మార్పుల కారణంగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో నీటి వనరుల పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలని పేర్కొన్నారు. గ్రామాల్లోని చెరువులు, మిషన్ భగీరథ నీటి సరఫరా వ్యవస్థ, బోర్లు, కాలువలు, వర్షపు నీటి నిల్వలపై సమగ్ర పరిశీలన నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో అందుబాటులో ఉన్న నీటి వనరులు, నిల్వల వివరాలను గ్రామ కార్యదర్శులు సేకరించి, రానున్న నెలల్లో అవసరాలకు అనుగుణంగా వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. జూలై వరకు నీటి కొరత తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

నీటి సంరక్షణకు ప్రాధాన్యం

గ్రామాల్లో పైపులైన్ల లీకేజీలను తక్షణమే గుర్తించి అరికట్టాలని, ఇంకుడు గుంతల నిర్మాణం ద్వారా వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. తాగునీరు, సాగునీటిని అవసరమైన మేరకే వినియోగించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నీటితోపాటు విద్యుత్తును కూడా పొదుపుగా వినియోగిస్తూ, రానున్న సంక్షోభాన్ని అధిగమించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

తక్కువ నీటితో పండించే పంటలపై అవగాహన

రానున్న రోజుల్లో తక్కువ నీరు అవసరమయ్యే ఆరుతడి పంటలైన సజ్జలు, జొన్నలు, మినుములు, కందుల సాగును ప్రోత్సహించాలని సూచించారు. సుమారు 30 మంది రైతులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేసి, సమష్టి వ్యవసాయం చేపట్టేలా అవగాహన కల్పించాలన్నారు. రైతులు పండించిన పంటలకు మార్కెటింగ్ సదుపాయాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

ఉపాధి పనులు విస్తరించాలి

ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ కూలీలకు విస్తృతంగా పని కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. పశుసంపదను సంరక్షించడంతోపాటు పశువులకు తాగునీటి సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. మహిళా సంఘాలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. క్షేత్ర సహాయకులు లేని చోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పనుల పర్యవేక్షణ బాధ్యతలు చేపట్టాలని తెలిపారు. చేపట్టిన పనులకు కొలతల పుస్తకాల ఆధారంగా బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

రేషన్ దుకాణాలు, పాఠశాలల బిల్లుల పరిష్కారం

కొత్తగా ఏర్పాటైన గ్రామ పంచాయతీల్లో ప్రజలకు రేషన్ సరుకులు అందుబాటులో ఉండేలా దుకాణాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలలకు సంబంధించిన పెండింగ్ బిల్లుల పరిష్కారానికి కూడా కృషి చేస్తామన్నారు. ఎల్‌నినో ప్రభావాన్ని ప్రకృతి విపత్తుగా పరిగణించి, సమష్టి కృషితో దాని ప్రభావాన్ని ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.

సర్పంచులతో ముఖాముఖి

సదస్సు అనంతరం కలెక్టర్ సర్పంచులతో కలిసి కూర్చొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కోవడం, నీటి పొదుపుపై రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించారు.

కార్యక్రమంలో దేవరకొండ ఉప కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, పశుసంవర్ధక శాఖ అధికారి జి.వి. రమేష్, జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ చక్రవర్తి, ఇన్‌చార్జి మండల పరిషత్ అభివృద్ధి అధికారి పార్వతి, ఇతర అధికారులు, సర్పంచులు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

# కరువు పరిస్థితులపై బీఆర్ఎస్ చిల్లర రాజకీయం: దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్ ఆగ్రహం



ప్రకృతి వైపరీత్యాలను కూడా రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడం బీఆర్ఎస్ నాయకులకు అలవాటుగా మారిందని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి జీఎంఆర్ తీవ్రంగా మండిపడ్డారు.లి ఎల్‌నినో ప్రభావం వల్ల ఎదురవుతున్న వర్షాభావ పరిస్థితులపై కనీస అవగాహన లేకుండా, రైతులను రెచ్చగొట్టేలా వ్యవహరించడం సిగ్గుచేటని ఆయన హెచ్చరించారు.లి ఎల్‌నినో ప్రభావం వల్ల ప్రపంచవ్యాప్తంగా వాతావరణ పరిస్థితులు మారిపోయాయి. తీవ్ర వర్షాభావం కారణంగా రైతులు నష్టపోతుంటే,లి

వారికి భరోసా ఇవ్వాల్సింది పోయి బీఆర్ఎస్ నేతలు రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారు. క్లిష్ట సమయాల్లో రైతులకు అండగా నిలవాల్సిన బాధ్యతను విస్మరించి, ప్రతి విషయాన్ని రాజకీయ కోణంలో చూస్తూ ప్రజల్లో గందరగోళం సృష్టించడం బాధ్యతారాహిత్యం.లి నీటి కొరత, వర్షాభావం అనేవి ఒక్క ప్రాంతానికో లేదా ఒక రాష్ట్రానికో పరిమితమైనవి కావు. ప్రకృతి పరిస్థితుల వల్ల జలాశయాల్లో నీటి నిల్వలు తగ్గినప్పుడు, అందుబాటులో ఉన్న నీటిని తాగునీటి అవసరాలకు, సాగునీటికి సమతుల్యంగా పంపిణీ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుంది






ఈరోజు మాజీ ఎమ్మెల్సీ కొండ మురళి బర్త్డే సందర్భంగా వరంగల్ చౌరస్తాలో కేక్ కటింగ్ మరియు అన్నదాన కార్యక్రమం మున్సిపాలిటీ కార్మికులకు దుప్పట్లు పంచడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు గోపాల్ నవీన్ రాజన్న గారు గ్రంథాలయ చైర్మన్ మీసాల ప్రకాష్ అన్న గారు 22వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి మరియు 22వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.



ఈరోజు మాజీ ఎమ్మెల్సీ కొండ మురళి బర్త్డే సందర్భంగా వరంగల్ చౌరస్తాలో కేక్ కటింగ్ మరియు అన్నదాన కార్యక్రమం మున్సిపాలిటీ కార్మికులకు దుప్పట్లు పంచడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు గోపాల్ నవీన్ రాజన్న గారు గ్రంథాలయ చైర్మన్ మీసాల ప్రకాష్ అన్న గారు 22వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి మరియు 22వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది



ఈ రోజు కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావ్ గారి జన్మదిన వేడుకలు వరంగల్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్ గారి ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి అన్నదానం కార్యక్రమన్ని ప్రారంభించి మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు దుప్పట్లు పంపిణి చేయాడం జరిగింది ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మీసాల ప్రకాష్, 23వ డివిజన్ మాజీ కార్పొరేటర్ యెలుగం లీలావతి సత్యనారాయణ గారు, వివిధ డివిజన్ లా మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు





**నకిరేకల్:**

నకిరేకల్ మండలం తాటికల్ గ్రామంలో జరగనున్న పెద్దమ్మ తల్లి ముదిరాజ్ కులస్తుల పండుగకు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారిని తాటికల్ గ్రామ శాఖ అధ్యక్షుడు పొలగోని వెంకటేశ్, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు పర్సగోని జ్యోతిబసు, సర్పంచ్ బంటు రవి, మండల కృష్ణ, కాడిగు అంజయ్య, పొలగోని శివకృష్ణ తదితరులు ఎమ్మెల్యే గారిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు వారికి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, తప్పకుండా హాజరవుతానని హామీ ఇచ్చారు.





**నకిరేకల్:**

నకిరేకల్ టౌన్, మెయిన్ రోడ్, కమల్ గార్డెన్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన లిమ్రా మండి ~ూ/జ మల్టీ క్యూసిన్ రెస్టారెంట్ ను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ నూతన రెస్టారెంట్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



**నకిరేకల్:**

నకిరేకల్ మండలం తాటికల్ గ్రామంలో జరుగుతున్న పెద్దమ్మ తల్లి పండుగ సందర్భంగా, ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గాదగోని కొండయ్య గారు, గ్రామ నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



**నకిరేకల్**

రామన్నపేట మండలం జనంపల్లి కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామశాఖ అధ్యక్షుడిగా నియమితులైన ఆగు సత్యనారాయణగారు మరియు కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం గారిని మర్యాదపూర్వకంగా కలిశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు నూతన గ్రామ కమిటీకి శుభాకాంక్షలు తెలియజేస్తు . పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. గ్రామ అభివృద్ధిలో అందరూ కలిసి పని చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సరోజా అంజిరెడ్డి గారు మరియ మాజీ ఎంపీటీసీ బండ దామోదర్ రెడ్డి గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు





రోడ్ రవాణా బీసీశాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారిని కలిసి ప్రజా సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది

బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ వీా టైగర్ ఆర్ కృష్ణన్న

నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఇట్లు

పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్

విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్

ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్స్ రాష్ట్ర కన్వీనర్




## తెలంగాణలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు పొందేందుకు అర్హులైన పట్టభద్రులు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోండి

## పేదల వైద్యుడికి సముచిత గుర్తింపు ఇవ్వాలి: డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు ఎమ్మెల్సీ ఇవ్వాలని కాంగ్రెస్ నాయకుల విజ్ఞప్తి



**(హనుమకొండ - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 23, 2026)**

ప్రజాసేవే లక్ష్యంగా పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ, దళితులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 171(5) ప్రకారం సామాజిక సేవా విభాగంలో గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి కల్పించాలని కాంగ్రెస్ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు వి. నరేందర్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌లకు కాంగ్రెస్ నాయకులు శుక్రవారం వినతి తెలిపారు. ఈ సందర్భంగా ఆత్మకూర్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, దళిత రత్న అవార్డు గ్రహీత బరుపట్ల కిరీటి మాట్లాడుతూ.. పేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తూ, సామాజిక సేవలో నిరంతరం ముందుకు సాగుతున్న డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ సేవలను గుర్తించి తగిన రాజకీయ గౌరవం కల్పించాలని కోరారు.

డాక్టర్ రామకృష్ణ సామాజిక సేవలు, పేదలకు అందిస్తున్న వైద్య సేవలు, దళిత మరియు బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి చేస్తున్న కృషిని పరిగణనలోకి తీసుకుని ఆర్టికల్ 171(5)లో పేర్కొన్న సామాజిక సేవా విభాగంలో ఆయన అభ్యర్థిత్వాన్ని సానుకూలంగా పరిశీలించాలని కాంగ్రెస్ నాయకులు విజ్ఞప్తి చేశారు. ప్రజాసేవకు గుర్తింపు, దళితులకు సముచిత ప్రాతినిధ్యం, పేదల గొంతుకకు రాజకీయ బలం అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎంపీ వి. నరేందర్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్పందించి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని వారు కోరారు.

### చిన్నారి లక్కీకి నాగూర్ల వెంకటేశ్వరరావు జన్మదిన శుభాకాంక్షలు

**(హనుమకొండ - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 23, 2026)**

తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్ చిన్న కుమార్తె చిరంజీవి లక్కీ జన్మదినం సందర్భంగా తెలంగాణ రైతు రుణ విమోచన మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వరరావు చిన్నారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



ఈ సందర్భంగా చిన్నారి లక్కీ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ, భవిష్యత్తులో తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. చిన్నారి జీవితం ఎల్లప్పుడూ ఆనందాలతో నిండాలని, భగవంతుని ఆశీస్సులు మెండుగా ఉండాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు.

# నల్లగొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయమే లక్ష్యంగా ముందడుగు



**?(హనుమకొండ - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 23, 2026)**

?రాబోయే నల్లగొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయమే లక్ష్యంగా హనుమకొండ, వరంగల్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ నాయకులు ప్రత్యేక కార్యాచరణకు శ్రీకారం చుట్టారు.

?పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించడం, అర్హులైన ప్రతి పట్టభద్రుడికి ఓటు హక్కు కల్పించేలా కృషి చేయడం, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా ప్రచార వ్యూహాలను రూపొందించడం వంటి కీలక అంశాలపై దృష్టి సారించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి అందరూ సమన్వయంతో పనిచేయాలని జీపీలు, ఏజీపీలు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు (పీపీలు),న్యాయవాదులతో కలిసి లీగల్ సెల్ నాయకులు దిశానిర్దేశం చేశారు.

?పట్టభద్రుల ఓటరు నమోదు నుంచి ఎన్నికల విజయం వరకు ప్రతి దశలో న్యాయవాదుల క్రియాశీలక భాగస్వామ్యం, సమష్టి కృషి మరియు పటిష్టమైన ప్రణాళికతో ముందుకు సాగాలని నిర్ణయించారు. న్యాయవాదుల ఐక్యత మరియు పట్టభద్రుల భాగస్వామ్యంతో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించడమే తమ ఏకైక లక్ష్యమని స్పష్టం చేశారు.

## కొండా మురళీధర్ రావు జన్మదిన వేడుకలు: పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్ల పంపిణీ, అన్నదానం

**(వరంగల్ - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 23, 2026)**

మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు జన్మదిన వేడుకలను శుక్రవారం వరంగల్ చౌరస్తాలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి, వెయ్యి మంది మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్, వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్‌లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ మాట్లాడుతూ.. కొండా మురళీధర్ రావు వంచనగిరి సర్పంచ్‌గా రాజకీయ రంగప్రవేశం చేసి, గీసుకొండ మండల పరిషత్ ఉపాధ్యక్షుడిగా, వంచనగిరి సొసైటీ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని గుర్తుచేశారు. ఆ తర్వాత వరంగల్ డిసిసిబి చైర్మన్‌గా, రెండుసార్లు ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికై సుదీర్ఘకాలం పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు విశేష సేవలు అందించిన గొప్ప నాయకుడని కొనియాడారు. ంగా ఇచ్చి వంచనగిరిలో మోడల్ స్కూల్, పరకాల, శాయంపేటలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, స్కూళ్లు మరియు అగ్రంపహాడ్ జాతరకు స్థలాన్ని కేటాయించిన ఉదార మనస్కుడని కొనియాడారు. ఆయన మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటూ ఉన్నత పదవులు అధిరోహించాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. గోపాల నవీన్ రాజ్ ఆధ్వర్యంలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ వేడుకల్లో జిల్లా కాంగ్రెస్ నాయకులు కురిమిళ్ళ సంపత్, మబ్బు ప్రవీణ్, సయ్యద్ వాసిం, మాజీ కార్పొరేటర్ కత్తెరసాల వేణుగోపాల్, జారతి రమేష్, బసవరాజ్ కుమార్, బాలేనా సురేష్, ఓని భాస్కర్, వస్కుల బాబు, బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, భోగి సువర్ణ సురేష్, ఎలగం లీలావతి సత్యనారాయణ, కేడల పద్మ, మేడిది రజిత, మధుసూదన్, నాగపూరి కల్పన, సంజయ్ బాబు, చింతాకుల అనిల్, వల్లం పద్మ, రవి, వివిధ డివిజన్ల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కొండా దంపతుల అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు





RNI.No. TELTEL/2010/32434

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

## ఆట



# కుర్రాళ్లు కుమ్మేస్తున్నారు: గేల్

ఆధునిక క్రికెట్‌లో యువ బ్యాటర్లు ప్రదర్శిస్తున్న నిర్భయమైన, దూకుడైన ఆటతీరును వెస్టిండీస్ దిగ్గజ క్రికెటర్ క్రిస్ గేల్ ప్రశంసించాడు. కొత్త తరం క్రికెటర్లు ఎలాంటి జంకు లేకుండా మొదటి బంతి నుంచే దాడికి దిగడం వల్లే ఆటలో స్కోరింగ్ రేటు, పవర్ హిట్టింగ్ గణనీయంగా పెరిగాయని ఈ 'యూనివర్స్ బాస్' అభిప్రాయపడ్డాడు. ఈ మార్పు క్రికెట్‌కు సానుకూలమైన పరిణామమని పేర్కొన్నాడు. షార్జా క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ సందర్భంగా గేల్ మీడియాతో మాట్లాడాడు. "బౌలర్లు కాకుండా బ్యాటర్లు రికార్డులు బద్దలు కొడుతుండడం నాకు సంతోషంగా ఉంది. దీనికి కారణం, యువతరం ఇప్పుడు భయం లేని క్రికెట్ ఆడుతోంది. మొదటి బంతి నుంచే దాడి చేస్తున్నారు. ఎలాంటి భయం లేకుండా స్వేచ్ఛగా ఆడుతున్నారు. ఆట మారింది, ఆటగాళ్లు మారారు. పరుగులు చేయడానికి బ్యాటర్లు ఆకలితో ఉన్నారు. వారి నిర్భయమైన ఆటతీరు క్రికెట్‌కు ఎంతో మేలు చేస్తుంది" అని గేల్ వివరించాడు. ఇదే అంశంపై వెస్టిండీస్ మాజీ ఆల్‌రౌండర్ డ్వేన్ బ్రావో బౌలర్ల కోణంలో స్పందించాడు. బ్యాటర్ల దూకుడు ఆటకు అద్భుతంగా మేలు చేస్తున్నప్పటికీ, బౌలర్లు ఈ కొత్త శకానికి అనుగుణంగా తమను తాము మార్చుకోవాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పాడు. "ప్రపంచవ్యాప్తంగా బ్యాటింగ్ తీరు చూస్తుంటే, ఇప్పటి ఆటలో నేను లేనందుకు సంతోషంగా ఉంది. బ్యాటర్ల నైపుణ్యాలు విపరీతంగా పెరిగాయి. ఈ మార్పులకు అనుగుణంగా బౌలర్లు కూడా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి, కొత్త ఆవిష్కరణలు చేయాలి" అని బ్రావో అన్నాడు. భవిష్యత్తులో వన్డేల్లో 400, 500 పరుగుల స్కోర్లు కూడా ఆశ్చర్యం కలిగించవని జోస్యం చెప్పాడు. వెస్టిండీస్ ఛాంపియన్స్ జట్టు యజమాని అజయ్ సేథి మాట్లాడుతూ.. ఒకప్పుడు గేల్, బ్రావో వంటి విండీస్ స్టార్లు దూకుడైన బ్యాటింగ్‌ను ఒక సంచలనంగా ప్రారంభిస్తే, అది ఇప్పుడు ప్రపంచవ్యాప్త ట్రెండ్‌గా మారిందని పేర్కొన్నారు. "వెస్టిండీస్ ప్రారంభించిన ఈ దూకుడైన బ్యాటింగ్ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా అనుసరిస్తున్నారు. విండీస్ క్రికెట్‌కు పర్యాయపదంగా మారిన నిర్భయమైన విధానం ఇప్పుడు అన్ని దేశాల జట్లలో కనిపిస్తోంది" అని అన్నారు.





# 18 స్థానాలు ఎగబాకిన శ్రేయస్ అయ్యర్

ఐసీసీ తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో భారత ఆటగాళ్లు సత్తా చాటారు. టీమిండియా టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ తన కెరీర్‌లోనే అత్యుత్తమ ర్యాంకును అందుకోగా, వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అగ్రస్థానాన్ని మరింత పదిలం చేసుకున్నాడు. వెస్టిండీస్‌తో లక్నో వేదికగా జరిగిన మ్యాచ్‌లో అద్భుత శతకం సాధించిన శ్రేయస్ అయ్యర్, టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఏకంగా 18 స్థానాలు ఎగబాకి 7వ స్థానంలో నిలిచాడు. నిన్న జరిగిన ఆ మ్యాచ్‌లో శ్రేయస్ కేవలం 43 బంతుల్లో 10 ఫోర్లు, 6 సిక్సర్లతో అజేయంగా 102 పరుగులు చేసి జట్టుకు 8 వికెట్ల తేడాతో ఘన విజయాన్ని అందించాడు. ఈ ప్రదర్శనతో అతను టీ20ల్లో భారత్ తరఫున మూడో అత్యుత్తమ ర్యాంకు బ్యాటర్‌గా నిలిచాడు. తాజా ర్యాంకింగ్స్‌లో ఇషాన్ కిషన్ (1), అభిషేక్ శర్మ (2) తొలి రెండు స్థానాల్లో ఉండగా.. తిలక్ వర్మ 10వ స్థానంలో ఉన్నాడు. దీంతో టీ20 బ్యాటింగ్ టాప్-10లో నలుగురు భారత ఆటగాళ్లు చోటు దక్కించుకోవడం విశేషం. మరోవైపు వన్డే ఫార్మాట్‌లో భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తన అగ్రస్థానాన్ని మరింత సుస్థిరం చేసుకున్నాడు. వెస్టిండీస్‌తో గువాహటిలో జరిగిన రెండో వన్డేలో అజేయంగా 223 పరుగులు చేసిన గిల్, తన కెరీర్‌లోనే అత్యధికంగా 841 రేటింగ్ పాయింట్లను అందుకున్నాడు. విజయవంతమైన వన్డే ఛేదనలో ఇదే అత్యధిక వ్యక్తిగత స్కోరు కావడం గమనార్హం.

RNI.No. TELTEL/2010/32434

అన్వేషనేత్రం

ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సినిమా

CINEMA




# ఘనంగా "జయహో రామానుజ" సినిమా ప్రీ రిలీజ్

లయన్ డా. సాయి వెంకట్ నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న సినిమా "జయహో రామానుజ". ఈ చిత్రాన్ని సుదర్శనం ప్రొడక్షన్స్ లో సాయిప్రసన్న, ప్రవల్లిక నిర్మిస్తున్నారు. అమెరికా నటి జో శర్మ హీరోయిన్ గా నటిస్తుండగా..సుమన్, ప్రవల్లిక ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ నెల 24న "జయహో రామానుజ" సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నటి, నిర్మాత ప్రవల్లిక మాట్లాడుతూ - మా "జయహో రామానుజ" సినిమా ఈ నెల 24న రిలీజ్ కు వస్తోంది. సినిమాను రూపొందించడం ఒకెత్తు అయితే అది రిలీజ్ చేయడం మరో ఎత్తు. మా సినిమాకు అగ్రిసివ్ ప్రమోషన్స్ చేస్తున్నాం. ఈ నెలలో రిలీజైన పెద్ద సినిమాలతో పోటీగా ప్రమోషన్స్ చేస్తున్నాం. స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ దగ్గర కూడా ప్రచారం నిర్వహించాం. సమసమాజం కోసం రామానుజాచార్యుల వారు చేసిన ప్రయత్నం ఏంటి, ఈ క్రమంలో వారు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నారు వంటి అంశాలను మా సినిమాలో చూపిస్తున్నాం. ఈ సినిమాలో నేను కృష్ణుడు, నారదుడు, రఘునాథస్వామి వంటి మూడు రోల్స్ లోనూ నటించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నా. రామానుజాచార్యుల వారి జీవితం గురించి మా సినిమా ద్వారా ఇప్పటి తరానికి తెలుస్తుందని నమ్ముతున్నాం అన్నారు. ప్రొడ్యూసర్ నాగబాల సురేష్ మాట్లాడుతూ - పౌరాణిక నేపథ్య చిత్రాలు రూపొందించడం చాలా కష్టం. రామానుజాచార్యుల వారి జీవితాన్ని తెరపైకి తీసుకొచ్చే ఒక పెద్ద ప్రయత్నం చేస్తున్నారు లయన్ సాయి వెంకట్. వెంకటేశ్వరస్వామి దయ ఉంటే తప్ప ఆయన ఈ సినిమా చేసేవారు కాదు. ఆయనకు ఈ సినిమా పెద్ద సక్సెస్ ఇవ్వాలని కోరుకుంటున్నా. అన్నారు. ఏపీ ఫిలించాంబర్ అధ్యక్షులు ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ - "జయహో రామానుజ" సినిమాలో చరిత్రనే కాదు గొప్ప సందేశాన్ని కూడా చూపించబోతున్నారు లయన్ సాయి వెంకట్ గారు. ఈ సినిమాను ప్రేక్షకులంతా చూసి ఆదరించాలి. రామానుజాచార్యుల వారి గురించి తెలుసుకోవాలని కోరుతున్నా అన్నారు. డైరెక్టర్ వీఎన్ ఆదిత్య మాట్లాడుతూ - ఇటీవలే హనుమాన్ అంశ్ అని బాలీవుడ్ లో ఒక గొప్ప మూవీ వచ్చింది. ఇప్పుడు తెలుగులో సాయి వెంకట్ గారు జయహో రామానుజా చిత్రంతో అలాంటి గొప్ప ప్రయత్నం చేయడం అభినందనీయం. ఈ సినిమా రిలీజ్ అయ్యాక జరిగే విజయోత్సవాలను మనం చూస్తాం. ఇలాంటి మంచి సినిమాలు ఇప్పుడున్న సమాజానికి చాలా అవసరం అన్నారు. బీసీ కమిషన్ మాజీ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ మాట్లాడుతూ - మన మధ్య కుల, మత అడ్డు గోడలు వద్దు అని వెయ్యేళ్ల కిందటే చెప్పిన మహనీయుడు రామానుజాచార్యుల వారు.




# కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రం - దర్శక, నిర్మాత శాంతి కుమార్

బ్రహ్మ ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్ మీద శాంతి కుమార్ చిలుముల, రామానుజ రెడ్డి వంగపాటి నిర్మాణంలో శాంతి కుమార్ చిలుముల తెరకెక్కించిన చిత్రం '321'. ఉప శీర్షిక లవ్ మ్యారేజ్ వర్సెస్ అరెంజ్డ్. ఈ సినిమాలో మోహిత్, లావణ్య జంటగా నటించారు. ఈ చిత్రాన్ని అక్టోబర్ 23న విడుదల చేయబోతోన్నారు. . ఈ క్రమంలో బుధవారం నాడు చిత్రాన్ని ప్రత్యేకంగా ప్రదర్శించారు. అనంతరం చిత్రయూనిట్ మీడియాతో ముచ్చటించింది. ఈ కార్యక్రమంలో..దర్శక, నిర్మాత శాంతి కుమార్ మాట్లాడుతూ .. 'నాకు ఈ జర్నీలో తోడుగా నిలిచిన మోహన్ గారు, మయూర్ పట్నాల, మర్రి రాజశేఖర్ రెడ్డి గారికి థాంక్స్. ఐటీ అనేది నా ప్రొఫెషన్, ఆర్ట్స్ అనేది నా ప్యాషన్. ఈ చిత్రంలోని ఆర్టిస్టులంతా కూడా అద్భుతంగా నటించారు. మాధవి గారి సహకారం ఎప్పటికీ మర్చిపోలేం. ఆమె ఇచ్చిన రిఫరెన్సులతోనే ఎంతో మంది ఆర్టిస్టుల్ని ఈ చిత్రంలో తీసుకున్నాం. కాల్విన్ జాయ్ మ్యూజిక్ బాగా వచ్చింది. మౌన శ్రీ గారు పాటలు రాయడమే కాకుండా ఈ సినిమాలో మంచి పాత్రను పోషించారు. మా సినిమా అద్భుతంగా వచ్చింది. కుటుంబ సమేతంగా చూసేలా మా చిత్రం ఉంటుంది. అక్టోబర్ 23న మా మూవీ రాబోతోంది. అందరూ చూసి సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.నిర్మాత రామానుజ రెడ్డి మాట్లాడుతూ .. "నేను ఇండస్ట్రీలో చాలా మంది వద్ద అసిస్టెంట్ కెమెరామెన్‌గా పని చేశాను. శాంతి కుమార్ గారితో నాకు ఎన్నో ఏళ్ల నుంచి అనుబంధం ఉంది. ఈ మూవీతోనే నేను నిర్మాతగా పరిచయం కాబోతోన్నాను. ఈ సినిమా బాగుంటుంది. ఈ చిత్రాన్ని కచ్చితంగా అందరూ ఎంజాయ్ చేస్తారు' అని అన్నారు.పబ్లిసిటీ డిజైనర్ వివా రెడ్డి మాట్లాడుతూ .. "321' టైటిల్, ఆ డిజైనింగ్‌లోనే కథ అంతా ఉంది. మూడు ముళ్లు, ఇద్దరు మనుషులు, ఒక జీవితం అని అర్థం వచ్చేలా డిజైన్ చేశాం. బ్రహ్మ ఆర్ట్ క్రియేషన్ లోగోని శాంతి కుమార్ గారు దగ్గరుండి డిజైన్ చేయించుకున్నారు. నాకు ఈ అవకాశం ఇచ్చిన శాంతి కుమార్ గారికి థాంక్స్' అని అన్నారు.సంగీత దర్శకుడు కాల్విన్ జాయ్ మాట్లాడుతూ .. "321' చిత్రంలో శాంతి కుమార్ గారు ఓ పాట రాశారు. మౌన శ్రీ గారు బ్రేకప్ సాంగ్ రాశారు. ఈ మూవీనిలో రెండు పాటలు అద్భుతంగా ఉంటాయి. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కూడా అందరినీ ఆకట్టుకుంటుంది' అని అన్నారు.లిరిక్ రైటర్ మౌన శ్రీ మాట్లాడుతూ .. "321' ఓ గొప్ప చిత్రంగా నిలుస్తుంది. ఫ్యామిలీ అంతా కలిసి చూసేలా ఉంటుంది. ఎలాంటి బూతులు, అశ్లీల సన్నివేశాలు లేకుండా శాంతి కుమార్ ఎంతో క్లీన్‌గా సినిమాని తెరకెక్కించారు. ఇందులోని కథ గొప్పగా ఉంటుంది. ఈ సినిమాని థియేటర్‌లో చూడకపోతే చాలా మిస్ అవుతారు' అని అన్నారు.నటుడు శ్రీనివాస్ భోగిరెడ్డి మాట్లాడుతూ .. "321' సినిమా గొప్పగా వచ్చింది. ఇలాంటి మంచి మూవీని అందరూ ఆదరించాలి. మా చిత్రాన్ని మీడియా ముందుకు తీసుకు వెళ్లాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434